ఏ పురాణముల నెంత వెదికినా

ప: ఏ పురాణముల నెంత వెదికినా శ్రీపతి దాసులు చెడ రెన్నడును

చ: హరివిరహితములు అవి గొన్నాళ్ళకు విరసంబులు మరి విఫలములు
నరహరి గొలి చిటు నమ్మిన వరములు నిరతము లెన్నడు నెలవులు చెడవు

చ: కమలాక్షుని మతిగానని చదువులు కుమతంబులు బహుకు పథములు
జమళి నచ్యుతుని సమారాధనలు విమలములే కాని వితథముగావు

చ: శ్రీవల్లభుగతి జేరని పదవులు దావతులు కపట ధర్మములు
శ్రీ వేంకటపతి సేవించు సేవలు పావనము లధికభాగ్యపు సిరులు

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla